

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
శనివారం | 27 | డిసెంబర్ | 2025 | పేజీలు: 08






## ప్రపంచ చరిత్రలోనే
# ఓ మైలురాయి

### కనీవిని ఎరుగని రీతిలో సమ్మక్క సారలమ్మ మహా జాతర



జనవరి 28 నుంచి 31 వరకు జాతర

200 ఏళ్ళు నిలిచేలా సమ్మక్క సారలమ్మ గద్దెలు

మేడారం అభివృద్ధిపై సీఎం ప్రత్యేక దృష్టి

ఆదివాసీ సంస్కృతికి పెద్దపీట

ప్రతి నిర్మాణం సంస్కృతికి ప్రతిబింబం

చెక్కుచెదరకుండా నాణ్యత ప్రమాణాలు

930 ఏళ్ల నాటి కోయల తాళపత్ర గ్రంధాల్లోని విశేషాలకు శిల్ప రూపం

**మేడారం, అక్షిత ప్రతినిధి:** ప్రపంచ చరిత్రలోనే సమ్మక్క సారలమ్మ మహా జాతర నిర్మాణ పనులు ఒక మైలు రాయిగా నిలిచిపోతాయని, నిర్మాణ పనులు 200 ఏళ్ల పాటు చెక్కుచెదరకుండా ఉండేలా ..మిగతా 2లో

### బుద్ధ వనంలో
## ప్రముఖుల సందడి





**నాగార్జునసాగర్, అక్షిత ప్రతినిధి:** నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని శుక్రవారం నాడు పలువురు ప్రముఖులు సందర్శించి సందడి చేశారు. మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి దండపాణి సతీసమేతంగా నాగార్జునసాగర్ ని సందర్శించారు. విజయ విహార్ టూరిజం వసతి గృహానికి చేరుకున్న న్యాయమూర్తి దంపతులకు రెవెన్యూ ప్రోటోకాల్ ఆఫీసర్ దండ శ్రీనివాస్ రెడ్డి, సాగర్ ఎస్ ఐ ముత్తయ్య, నిడమనూరు కోర్టు ప్రోటోకాల్ సిబ్బంది మహేందర్ రెడ్డి, కాలిక్ లు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వీరు నాగార్జునసాగర్ ..మిగతా 2లో

### అమ్మపాలెంను అభివృద్ధిలో
## అగ్రగామిగా నిలబెట్టాలి



**వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, తంబూరి దయాకర్ రెడ్డి**

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** అమ్మపాలెం గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెట్టాలని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జి తంబూరి దయాకర్ రెడ్డి ..మిగతా 2లో

## ప్రేమకు చిహ్నం క్రీస్తు

కోదాడలో క్రిస్మస్ వేడుకలు

సీసీరెడ్డి కాన్వెంట్‌కు మంత్రి ఉత్తమ్ హాజరు

కాంగ్రెస్ నాయకులు రావెళ్ళ కృష్ణారావు ఘన స్వాగతం



**కోదాడ, అక్షిత ప్రతినిధి:** ప్రేమకు చిహ్నం క్రీస్తు అని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ..మిగతా 2లో



### బోరింగ్ తండాలో
## విద్యుత్ వెలుగులు

నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

రైతుల విద్యుత్ సమస్య పరిష్కారం

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:** 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో గ్రామంలో లోవోల్టేజీ సమస్య తీరుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండలంలోని బోరింగ్ తండాలో కొత్తగా ఏర్పాటు చేసిన 100 కేవీ ట్రాన్స్‌పార్మర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుండి ..మిగతా 2లో

## బుద్ధ వనంలో ప్రముఖుల సందడి

**మొదటి పేజీ తరువాయి...**

ప్రధాన డ్యామ్ ను, ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం బుద్ధవనాన్ని సందర్శించారు. శుక్రవారం నాగార్జునసాగర్ ని సందర్శించిన వారిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రైల్వే కోర్టు న్యాయమూర్తి రమాదేవి, నల్గొండ జిల్లా ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ పవన్ కుమార్లు కుటుంబ సమేతంగా సందర్శించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ చారిత్రక వివరాలను, బుద్ధవనం విశేషాలను వివరించారు. బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు బుద్ధవనం కండువాలతో, బ్రోచర్లతో సత్కరించారు. అనంతరం వీరు మహాస్తూపంలోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతులను వెలిగించారు. సమావేశం మందిరంలోని బుద్ధవనంకు సంబంధించిన లగు చిత్రాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుద్ధవనం సందర్శన మధురానుభూతిని కలిగించిందని అభిప్రాయపడ్డారు.

## అమ్మపాలెంను అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెట్టాలి

**మొదటి పేజీ తరువాయి...**

అన్నారు. కొణిజర్ల మండలం అమ్మపాలెం సర్పంచ్ గా షేక్ గాలిబ్ పాషా ఘన విజయం సాధించిన నేపథ్యంలో శుక్రవారం గ్రామం లో ధర్గాలో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకకు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, తంబూరి దయాకర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మపాలెం గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో సహకారం అందిస్తామని తెలిపారు.వారు ఇరువురు సర్పంచ్ గాలిబ్ పాషాకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్రా శ్రీనివాసరావు కోసూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బోరింగ్ తండాలో విద్యుత్ వెలుగులు

**మొదటి పేజీ తరువాయి...**

రైతులకు ఎటువంటి సమస్య రాకుండానే సంకల్పంతో పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, బోరింగ్ తండా సర్పంచ్ బిచ్చు నాయక్, కొత్త తండా సర్పంచ్ వెన్నెల పాండు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు చాంప్లా, పార్టీ నాయకులు వాగ్య నాయక్, రవి నాయక్, గోవర్ధన్, కోట్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమకు చిహ్నం క్రీస్తు
## కోదాడలో క్రిస్మస్ వేడుకలు



**మొదటి పేజీ తరువాయి...**

నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కోదాడ పట్టణంలోని సీసీ రెడ్డి కాన్వెంట్‌లో క్రిస్మస్ సందర్భంగా నిర్వహించిన వేడుకలకు రాష్ట్ర ఇరిగేషన్, సివిల్ సప్లై మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు క్రిస్మస్ శు భాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షించారు.వేడుకలకు వచ్చిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కోదాడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావెళ్ళ కృష్ణారావు ఘన స్వాగతం పలికి అభివాదం చేశారు. మంత్రి ఉత్తమ్ కృష్ణారావును ఆత్మీయంగా పలకరించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం ఇద్దరూ కొంతసేపు స్నేహపూర్వకంగా మాట్లాడుకుంటూ స్థానిక అభివృద్ధి అంశాలు, పార్టీ కార్యకలాపాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# ప్రపంచ చరిత్రలోనే ఓ మైలురాయి

**మొదటి పేజీ తరువాయి...**



చేపడుతున్నామని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ ,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క అనసూయ పేర్కొన్నారు. 4 వేల టన్నుల గ్రానైట్ పై ఆదివాసీ చరిత్ర సంస్కృతి తెలియజేసే 7,000 బొమ్మలతో సమ్మక్క సారలమ్మ నిర్మాణం పనులు వేగవంతంగా సాగుతున్నాయని స్పష్టం చేశారు. శుక్రవారం ములుగు జిల్లా మేడారంలో సమ్మక్క సారలమ్మ పునర్ నిర్మాణం పనులు పరిశీలించేందుకు హైదరాబాదు నుంచి మీడియా ప్రతినిధుల బృందం వచ్చింది. సమ్మక్క సారలమ్మ చరిత్ర ,పునర్నిర్మాణ నిర్మాణ పనులు ఆదివాసీల మూలాలు జాతర చరిత్రను మీడియా బృందానికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూమేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరను ఈసారి కొత్త రూపుతో.. వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరిగే జాతరకు తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి కోటి మందికి పైగా భక్తులు తరలి వస్తారని అంచనా వేస్తున్నామని పేర్కొన్నారు. ఈసారి ఎప్పుడూ కల్పించే తాత్కాలిక సౌకర్యాలతోపాటు శాశ్వత నిర్మాణాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని ఎన్నడూ లేనివిధంగా రూ.251 కోట్లతో మేడారం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు. ఇందులో ప్రధానంగా వనదేవతల గద్దెల విస్తరణ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందనీ ఈ పనులకే రూ.101 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు.పునరుద్ధరణ పనులు చేపట్టే సమయంలో గిరిజన పూజారులతో అనేకసార్లు సమావేశాలు నిర్వహించి పూజారుల సంఘం అభిప్రాయం తీసుకుని పూజారులను ఒప్పించడం జరిగిందని, ఒకే లైన్లో వన దేవతలు ఉండడం వలన భక్తులు దర్శనాలు చేసుకోవడానికి సులువుగా ఉంటుందని పేర్కొన్నారు. పూర్వకాలంలో గిరిజనులకు పసుపుతో ఎంతో బంధం ఉందని, శాస్త్రీయంగా పసుపుతో పలు వ్యాధులను నయం చేసుకునే అవకాశం ఉందని దీనిని వాడకం చేయడం వలన పూర్వం లో ఆదివాసులు ఎలాంటి వ్యాధుల బారిన పడిన పసుపును వాడుకున్నార ని తెలిపారు. సమ్మక్క తల్లి గోత్రం బండారి గోత్రమని, తమ ఆదివాసీల సాంప్రదాయం ప్రకారం ప్రతి పనిని కుడి నుండి ఎడమవైపు నడుస్తుందని, నవగ్రహాలు సైతం కుడి నుండి ఎడమవైపే తిరుగుతున్నాయని వివరించారు. స్వస్తిక్ ఏర్పాటు చేసే విషయంలో సైతం పకృతి సిద్ధాంతాన్ని ఆచరించామని పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తులు ఒకే వరుస క్రమంలో సులభతరంగా దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. జాతర కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా జరుపుతామని మంత్రి తెలిపారు.చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఈసారి సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహిస్తున్నామని భక్తులందరూ విజయవంతనికి కృషి చేయాలని సహకరించాలని కోరారు.ఆదివాసిల సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీటవేస్తూ ప్రతి నిర్మాణం చేపడుతున్నామని సంస్కృతి ప్రతిబింబించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఆదివాసి పూజార్ల సంఘం ప్రతినిధుల ఆమోదంతోనే పునర్నిర్మాణ పనులు చేపట్టామని వివరించారు. చరిత్రలో సుమారు 250 ఏళ్ల పాటు చెక్కుచెదరకుండా నాణ్యత ప్రమాణాల్లో ఎక్కడ రాజీ పడకుండా పనులు చేపట్టేలా ప్రతినిత్యం సమీక్షిస్తున్నామని నిత్యం మంత్రుల బృందం పరిశీలిస్తూ అధికారులకు సూచనలు చేస్తూ పనులు ముమ్మరం చేస్తున్నామని తెలిపారు. ఈ పనులు తుది దశకు చేరుకున్నాయని త్వరలో పూర్తికానున్నాయని. తెలిపారు గతంలో రేవంత్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా మేడారం సందర్శించారని తెలిపారు. ఆ సమయంలో ప్రజలు ఆదివాసీలు ఆలయాన్ని విస్తరించాలని కోరగా అధికారంలోకి రాగానే తప్పకుండా ఆలయాన్ని పునర్నిర్మిస్తామని మాట ఇచ్చి నేడు నిలుపుకుంటున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి 251 కోట్లు మంజూరు చేశారని మేడారం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని పనులను వేగవంతం చేస్తున్నారని నిత్యం నిర్మాణం పనులను సమీక్ష చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్ హాయంలో తాత్కాలిక పనుల పేరిట నిధులను ఖర్చు ఇప్పుడు అలా కాకుండా ప్రభుత్వం పక్కా పకడ్బందీ వ్యూహంతో శాశ్వతంగా నిర్మాణ పనులు చేపడుతున్నదని చెప్పారు. చరిత్రలోనే కనివీని ఎరుగని రీతిలో ఈ దఫా సమ్మక్క సారలమ్మ జాతరను నిర్వహిస్తున్నామని భక్తులంతా సహకరించాలని పేర్కొన్నారు. గద్దెల ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా రాతితో పునర్నిర్మిస్తున్నామని. 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఉండనుందన్నారు. వీటి మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలుంటాయి అని వివరించారు గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పున ప్రధాన స్వాగత తోరణం ఉంటుంధని తెలిపారు. వృత్తాకారంలో ఉండే గద్దె చుట్టూ 8 స్తంభాలు, మధ్యలో వెదురు బొంగులతో తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.శిలలపై ఆదివాసీల సంస్కృతి పెద్దపీట వేస్తున్నాం..శిలలపై ఆదివాసుల సంస్కృతికి పెద్దపీట వేస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తాళపత్రాల్లోని కోయ వంశీయుల చరిత్రను ప్రాంగణం గోడలపై చిహ్నాలుగా, బొమ్మలుగా వివరించారు. ప్రధాన స్వాగత తోరణంపై సమ్మక్క వంశీయుల చరిత్ర తెలిపే 59 బొమ్మలు చెక్కించామని పేర్కొన్నారు. దాదాపు 750 మంది కోయ వంశీయుల పేర్లకు సంబంధించి ఏడు వేల బొమ్మలుంటాయని పేర్కొన్నారు. డాక్టర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో 250 మంది శిల్పులు పనిచేశారనీ, స్థపతులు ఈమని శివనాగిరెడ్డి, డాక్టర్ మోతీలాల్ పర్యవేక్షిస్తున్నారనీ చెప్పారు సమ్మక్క-సారలమ్మ ఆర్కియాలజీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్కు చెందిన 15 మంది విద్యార్థులు ఈ చిత్రాల రూపకల్పనలో సాయం అందించారని పేర్కొన్నారు గద్దెల ప్రాంగణానికి సమీపంలో ఇదివరకు ఉన్న చెట్లను దాదాపు తొలగించకుండానే అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. వనదేవతల పూజల్లో విశిష్టత కలిగిన బండారి, మర్రి, వెదురు, బూరుగ, వేప, ఇప్ప, కస్తు వంటి 12 రకాల చెట్లు, 140 రకాల ఆయుర్వేద మొక్కలు నాటనున్నామని పేర్కొన్నారు.పనుల వేగవంతానికి మంత్రుల బృందం ప్రతిరోజు సమీక్షమేడారం ఆలయంలో పునర్నిర్మాణ పనులు వేగవంతానికి మంత్రుల బృందం ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తున్నది. పనులను పరిశీలిస్తూ అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నది. పనుల్లో పూర్తి నాణ్యత పాటించేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఏది అవసరం పడిన వెంటనే తెప్పిస్తున్నారు. అధికారుల పురమయిస్తూ పనులు వేగవంతానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి ప్రతి రోజు పనుల వేగవంతం పై అడిగి తెలుసుకుంటున్నారు. ప్రస్తుతం పనులు తుది దశలో ఉన్నాయి. త్వరలో అన్ని పనులు పూర్తీ అవుతాయి.మంత్రుల బృందాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అధికారులకు ఆదేశాలిస్తూ ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారు. ఈసారి సమ్మక్క సారలమ్మ జాతరను బ్రహ్మాండంగా విజయవంతం చేసేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. మంత్రుల బృందం ప్రతిరోజు పనులను పర్యవేక్షిస్తూ వేగవంతం చేస్తున్నది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., ఎస్.పి. సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఈ ఓ వీరస్వామి, పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, స్థపతి శివనాజిరెడ్డి, మైపథి అరుణ్ కుమార్, పూజారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు అండ వందేళ్ల కమ్యూనిస్ట్ జెండా

**సిపిఐ 101వ వార్షికోత్సవం పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ**

**ఖమ్మంలో జనవరి 18న సిపిఐ భారీ బహిరంగ సభ**

**స్వాతంత్ర్య ఉద్యమం నుంచి తెలంగాణ వరకు సిపిఐ సేవలు**

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యన్ ఆనంద్**



**నారాయణఖేడ్, అక్షిత ప్రతినిధి :** సిపిఐ పార్టీ 101వ వార్షికోత్సవం సందర్భంగా సీపీఐ పార్టీ డివిజన్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేసిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ ఆనంద్ మాట్లాడుతూ... 1925 డిసెంబర్ 26న సిపిఐ పార్టీ కాన్పూర్లో ఆవిరవించినప్పటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి చట్టసభల్లో కార్మికుల కర్షకుల విద్యార్థులకు అనేక చట్టాలు చేసినటువంటి ఘనత సిపిఐ పార్టీకి ఉన్నది అన్నారు అదేవిధంగా దేశ స్వతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాట నిర్వహించి అనేకమంది కమ్యూనిస్టులు వీరమరణం పొందడం జరిగింది తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటలు నిర్వహించి మూడు వేల గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచడం జరిగింది అన్నారు ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సిపిఐ పార్టీ కీలకపాత్ర పోషించి తెలంగాణ సాధించడంలో సిపిఐ పార్టీ కీలక పాత్ర వహించినది అన్నారు బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం వారి హక్కుల కోసం నిరంతరం ప్రజల పక్షాన కార్మికుల కర్షకుల పక్షాన పోరాటలు చేస్తున్నటువంటి పార్టీ సిపిఐ అన్నారు.

సిపిఐ పార్టీకి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వచ్చే నెల జనవరి 18 నాడు ఖమ్మంలో నిర్వహించే శతయంతి ముగింపు ఉత్సవాల భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి కమ్యూనిస్టు నాయకులు కార్యకర్తలు కార్మికులు కర్షకులు మేధావులు అన్ని వర్గాల ప్రజలు సానుభూతి పరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు చిరంజీవి సిహెచ్ అశోక్ లక్ష్మణ్ రాములు సల్మాన్ రాజు ,తదితరులు పాల్గొన్నారు.

## మామిడిపల్లి చెన్నాపురం తండ
# రోడ్డు అభివృద్ధికి శ్రీకారం

**జెసిబితో పనులు ప్రారంభించిన సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి**

**చెట్లతో మూసుకుపోయి గుంతల మయంగా మారిన రోడ్డు**

**సేవాభావంతో గ్రామ అభివృద్ధికి నిరంతర కృషి**

**ప్రజల మనిషిగా సర్పంచ్‌కు పెరుగుతున్న ప్రజాభిమానం**



**నాగారం అక్షిత న్యూస్ :** మామిడిపల్లి – చెన్నాపురం తండ రోడ్డు అభివృద్ధికి శ్రీకారం. ఫణిగిరిలో జెసిబితో పనులు ప్రారంభించిన సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి. మండల పరిధిలోని ఫణిగిరి గ్రామ పరిధిలో మామిడిపల్లి రోడ్డు నుండి చెన్నాపురం తండ వరకు ఉన్న మట్టి రోడ్డుకు ఎట్టకేలకు అభివృద్ధి దిశ మొదలైంది. చెట్లతో పూర్తిగా మూసుకుపోయి, గుంతల మయంగా మారిన ఈ రోడ్డు వల్ల గ్రామస్తులు, రైతులు, తండవాసులు ఎన్నో సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఆదారిన నడిచే ప్రజలు గ్రామ సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి కి తెలియజేయడంతో వెంటనే స్పందించి తన ప్రజాభిమానం చొరవతో జెసిబి ద్వారా శు క్రవారం అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ పనులలో భాగంగా ఇరువైపులా పెరిగిపోయిన కంప చెట్లను పూర్తిగా తొలగించడం, వర్షాల కారణంగా ఏర్పడిన లోతైన గుంతలను పూడ్చి రోడ్డును సరి చేయడం వంటి పనులు చేపట్టారు. ఈ రోడ్డు చెన్నాపురం తండకు ప్రధాన మార్గం కావడంతో, పనులు ప్రారంభం కావడం పట్ల స్థానికులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు చేరుకునేందుకు ఈ రోడ్డు కీలకమైనదని గ్రామస్తులు తెలిపారు. సేవా భావం కలిగిన నాయకురాలిగా గుర్తింపు పొందిన ఎర్ర సావిత్రి యాదగిరి, సర్పంచ్ పదవిలో లేనప్పుడు మరియు సర్పంచ్ పదవి చేపట్టిన తరువాత కూడా ప్రజా సమస్యలపై నిరంతరం మరింత నిబద్ధతతో గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని గ్రామస్తులు ప్రశంసించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్న ప్రజల మనిషిగా ఆమె ప్రజాభిమానాన్ని పొందుతున్నారని గ్రామస్తులు తెలిపారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, గ్రామ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎర్ర సావిత్రి యాదగిరి, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే నాయకురాలిగా గుర్తింపు పొందుతున్నారని స్థానిక ప్రజలు తెలిపారు. ఈ రోడ్డు అభివృద్ధి పనులు పూర్తయితే చెన్నాపురం తండతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు రాకపోకలు సులభం అవడంతో పాటు గ్రామ ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కసిరెడ్డి రాంరెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ వల్లాల భాను ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పానుగంటి నరసింహారెడ్డి, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష▯, ఎండోమెంట్ చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్, తిరుమలగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంపాల రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యాసాగర్ రెడ్డి, విశాఖ వెంకటరెడ్డి, రెడ్డిమల్ల విజయ, వార్డు మెంబర్లు రావుల యాదమ్మ సత్తయ్య, కడియం నరేష్, భాషమల్ల ఉష, భాషమల్ల బాబు, మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జంపాల జెన్నయ్య, కల్లెట్లపల్లి రమేష్, రేఖ్యా నాయక్, ఆలకుంట్ల శ్రీను, యూత్ అధ్యక్షులు కన్నెబోయిన మహేష్, సందీప్, మురళి, లతీఫ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పసునూరులో ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ

**కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ కమటం సునీత శ్రీను**

**మొత్తం 1200 గొర్రెలు 204 మేకలకు మందుల పంపిణీ**

**జీవాలు ఆరోగ్యంగా ఉండేందుకు ముందస్తు జాగ్రత్త**

**మండల పశు వైద్యాధికారి డాక్టర్ బత్తుల రవి**



**నాగారం అక్షిత న్యూస్ :** పసునూరులో గొర్రెలు – మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ. మండల పరిధిలో ని పసునూరు గ్రామంలో గొర్రెలు, మేకల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కమటం సునీత శ్రీను ప్రారంభించారు. ఈ సందర్భంగా మొత్తం 1200 గొర్రెలు, 204 మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ బత్తుల రవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జీవాలను నట్టల కారణంగా మారడం, బరువు పెరగకపోవడం, రోగ నిరోధక శక్తి తగ్గిపోవడం వంటి అనేక ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని తెలిపారు. కావున రైతులు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ఉచిత నట్టల నివారణ మందులను తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పసునూరు జెవివో నాగరాజు, ఫణిగిరి ఎల్ఎస్ఓటి. మురళి, నవీన్ లతో పాటు రైతులు ఉప్పుల వెంకన్న, ఉప్పల వెంకటేష్, ఉప్పుల పెద్ద గంగరాజు, తొడుసు ప్రవీణ్, ఉప్పుల రవి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండ... కమ్యూనిస్టు జెండా

**స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న పార్టీ కమ్యూనిస్టు పార్టీ**



**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :** స్వతంత్ర ఉద్యమ కాలం నుండి నేటి వరకు అలుపెరుగని పోరాటం చేస్తున్న పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో 101 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రంలో జండా ఆవిష్కరించి మాట్లాడారు. చరిత్రపుటల్లో నిలిచిపోయిన చరిత గల పార్టీ సిపిఐ అని ప్రజాస్వామ్య పరిరక్షణలో తమ వంతు పాత్ర నిర్వహిస్తూ నేటికీ కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాల తరపున కొట్లాడుతూ ఎన్నో సంస్కరణలకు కారణమైందని కొనియాడారు, 101 సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో జరగనున్న భారీ బహిరంగ సభకు కమ్యూనిస్టు వాదులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో వేములపల్లి గ్రామ శాఖ కార్యదర్శి పుట్టల నాగయ్య మంగాపురం కార్యదర్శి రంగారెడ్డి తిమ్మారెడ్డి గూడెం సిపిఐ వార్డు నెంబర్ కత్తుల భిక్షం,నాయకులు బోస్కా పరమేష్, తర్రి ప్రసాద్,జిల్లా ధనమ్మ, కదురూ శిరీష, షేక్ అజ్మత్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## మానవసేవే మాధవసేవ

**అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**



**నారాయణఖేడ్ అక్షిత ప్రతినిధి:** నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీ రామ మందిరం (అయ్యప్ప సేవా సమితి) ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీ ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం శ్రీ రామ మందిర సన్నిధాన అయ్యప్ప గురుస్వామి కోస్గికర్ శివానంద్ గురుస్వామి ఆధ్వర్యంలో జరుగనుంది. మానవసేవే మాధవసేవగా భావించి గత ఐదేళ్లుగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయాలని గురుస్వాములు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మల్లు పటేల్, మధుసూదన్ రెడ్డి, డి. ఓం ప్రకాష్, సుబ్బారెడ్డి, దత్తు, రాచప్ప, సంగప్ప, వంశీ, నగేష్, మదన్ లాల్, సూర్యకిరణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న "పూలే సేవా సమితి సభ్యులు"



**ఆసిఫాబాద్ అక్షిత ప్రతినిధి :** కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం కొండపల్లి గ్రామానికి చెందిన లెందుగురె నానుబాయికి ఇద్దరు కూతుర్లు(హారిక 15, రేణుక13 సం.లు) ఇద్దరు కూడా మానసికంగా వికలాంగులే. పిల్లల చిన్నతనంలోనే భర్త తుకారాం కాలం చేశారు. ఏ దిక్కు లేని నానుబాయి తన ఇద్దరు చిన్నపిల్లల్ని పోషించడానికి కూలీ చేస్తూ జీవనం సాగిస్తున్న తరుణంలో విధి మళ్ళీ వెంటాడుతూ తన పెద్ద కూతురు అయిన హారిక ఊపిరితిత్తుల వ్యాధి బారిన పడింది. ఆసుపత్రికి తీసుకెళ్తే 5. లక్షల రూ.ల ఖర్చు అవుతుందని చెప్పడంతో, ఆర్థిక స్థోమత లేక ఎటువంటి వైద్యం చేయించలేక బాదపడుతుండగా... ఈ విషయం తెలుసుకున్న "పూలే సేవా సమితి సభ్యులు" తమ సోషల్ మీడియా ద్వారా విరాళాలను సేకరించి, శుక్రవారం వారికి 52,000 రూ.లను అందించారు.

ఈ సందర్భంగా పూలే సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోర్లే తిరుపతి మాట్లాడుతూ బాధితులకు ప్రభుత్వం సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పూలే సేవా సమితి సభ్యులు గుర్నులే సత్తయ్య, మోర్లే పాండురంగ్,మోర్లే తిరుపతి,మోర్లే విజయ్, మోర్లే నాగేష్ , మోర్లే రఘుపతి, గుర్లే శ్రీనివాస్, నికోడే అర్జున్ కుమార్, నికోడే ప్రభాకర్, వసాకే శంకర్, కొట్రంగే ప్రశాంత్, వెంకటేష్, గుర్లే లాంచు, మోర్లే మొండయ్య, శెండే భూధేరావు, మోర్లే ధర్మ, గుర్లే రమేష్, వడ్డె రాజు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ చీరల పంపిణి

**సర్పంచ్ వేణు**



**గరిడేపల్లి, అక్షిత ప్రతినిధి :** మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రతి గ్రామంలో మహిళలందరికీ చీరలు అందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుంది నేడు పొనుగోడు గ్రామ సర్పంచ్ వేణు చేతుల మీదుగా మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమాన్ని చేశారు ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ జోగు అరవింద్ రెడ్డి మాజీ ఎంపీపీ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కటికం ఆషా రమేష్ వార్డు సభ్యులు చామకూరి గురుస్వామి నేలపట్ల వెంకటేశ్వర్లు చామకూర సుధాకర్ మంగా ప్రభాకర్ యువకులు మరియు గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# పేదలకు అండ సిపిఐ జెండా

**ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవం**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ పట్టణం సాగర్ రోడ్ లో సిపిఐ పార్టీ ఆవిరావే దినోత్సవం పురస్కరించుకుని పార్టీ జెండాను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ఆవిష్కరించి మాట్లాడుతూ సిపిఐ 100 సంవత్సరాలు సుదీరె ప్రయాణం చేసి 101వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా

గ్రామ గ్రామాన జెండాలో ఆవిష్కరించారు. 100 సంవత్సరాల సుదీరె ప్రయాణంలో అనేక ఒడిదుడుకులు భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నిరంకుశ నిజామును గద్దె దించడానికి జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో 3000 గ్రామాలు విముక్తి 10 లక్షల ఎకరాలు భూమి పంపిణీ ఘనత సిపిఐ కుందని వారన్నారు ఆనాటి సాయుధ పోరాటమే అనేక ఉద్యమాలకు నెలవయ్యింది అనేకమంది వీరులకు జన్మనిచ్చింది ఆ సూర్తేతో నేటికీ తెలంగాణ అంటే పోరాటాల గడ్డగా భాసిల్లుతున్నది వారన్నారు

యూపీఏ వన్ ప్రభుత్వంలో చరిత్రత్మిక సమాచార హక్కు చట్టం ఉపాధి హామీ పథకం అటవీ హక్కుల చట్టం తీసుకురావడానికి సిపిఐ వేనులేని కృషి చేసిందన్నారు. అటవీ హక్కుల చట్టం ద్వారా దేశంలో గిరిజన బలహీన వర్గాలకు చెందిన 50 లక్షలకు పైగా కుటుంబాలకు కోటి ఎకరాల భూమిపై హక్కు పొందడం సిపిఐ పోరాట ఫలితమేనన్నారు. 2026 జనవరి 18న ఖమ్మం జిల్లాలో పెద్ద ఎత్తున ఐదు లక్షల మందిని సమీకరణ చేసి 100 సంవత్సరాల ముగింపు సభ జరగబోతుందన్నారు. ముగింపు సభకు 40 ప్రపంచ దేశాల నుండి ప్రతినిధులు వస్తున్నారన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఏ.అంజన్న పెల్లి రామలింగం, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, ఏఐటియుసి నాయకులు ఎండి. సయీద్, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వల్లంపట్ల వెంకన్న మహిళా సమాఖ్య నాయకురాలు దాసర్లదుర్గమ్మ, ఎర్రబోతు పద్మ, ఎస్కే షమీం సమితి సభ్యులు ఎర్రమాద శ్రీనివాస్ రెడ్డి, సులోచన, ప్రజానాట్యమండలి నియోజకవర్గ నాయకులు వెన్నెల, వెంకన్న, రహీం, వల్లపు దాస్ రమేష్, అనంత వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

**జి ఓ నెం.252ను సవరించాలి**

**టీ జే యు జిల్లా అధ్యక్షులు షానూర్ డిమాండ్**



**బీబీనగర్/అక్షిత న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జర్నలిస్టు సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ అన్నారు. మండల కేంద్రం లోని పి ఆర్ జి గార్డెన్ లో సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ప్రభుత్వం నూతన అక్రిడెషన్లో కోసం జారీ చేసిన జి ఓ నెం. 252 ను తక్షణమే సవరించాలని అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరుతు ఈ జీవో ద్వారా జర్నలిస్టుల ప్రయోజనాలకు విఘాతం కలిగించే నిబంధనలు ఉన్నాయని తక్షణమే తొలగించాలని లేకపోతే జర్నలిస్ట్ లకు తీవ్రమైన నష్టం కలుగుతుందని తెలిపారు. మరియు ఇండ్ల స్థలాల సమస్యలు, కార్పొరేట్ హాస్పిటల్ లో హెల్త్ కార్డులు చెల్లకపోవడం, జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండి.కాజా పసియుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు యండి ఖదీర్,బీబీనగర్ మండల అధ్యక్షులు రెడ్డబోయిన మహేష్,ప్రధాన కార్యదర్శి మంచాల అనిల్, ఉపాధ్యక్షులు బక్కన నరసింహ, కోశాధికారి మూర్తిగళ్ళ శివ, కార్యవర్గ సభ్యులు ఎండీ. మిస్బా, తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షాన పోరాడే పార్టీయే సిపిఐ పార్టీ

**సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు**



**వలిగొండ/అక్షిత న్యూస్:** వలిగొండ మండల కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100వ ఆవిరావే దినోత్సవ వేడుకలు సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ సందరరేగా సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి జెండా ఎగరవేశారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎలగందుల అంజయ్య లు పాల్గొని ఈ సందరరేగా సంయుక్తంగా మాట్లాడారు.భారతదేశంలో 1925 ఆవిరవేంచి దేశ స్వతంత్రం కోసం ఎన్నో ఉద్యమాలు ప్రాణ త్యాగాలు చేసి స్వాతంత్రం కోసం దేశంలో ఉన్న కార్మికులు కర్షకులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని తెలిపారు. నాటి నుండి నేటి వరకు పేద మధ్యతరగతి ప్రజల పక్షాన ఉంటూ ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ అనేక పోరాట రూపకల్పన చేసింది సిపిఐ పార్టీ అని అన్నారు. పేద ప్రజల సమస్యలను పరిష్కరించడం ఒక్క సీపీఐకే దక్కుతుందని తెలిపారు.భూముల కోసం, భుక్తి విముక్తి కోసం, పోరాటాలు చేసి కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం త్యాగాలను చేసిన పార్టీ మన సిపిఐ పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పోలేపాక యాదయ్య, పట్టణ కార్యదర్శి సల్వాద్రి రవీందర్, బీసీ సంఘం నాయకులు సాయిని యాదగిరి, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సిద్దాల సాయికుమార్, బొడిగ సుదర్శన్,పులిపలుపుల మల్లేశం, మచ్చ లక్ష్మీనారాయణ, సొప్పరి వెంకటేశం, ఎడవల్లి వేణు, ఆటో యూనియన్ నాయకులు ఎనుగుల ఉప్పలయ్య, సోమయ్య, సైదులు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY

## బోరంచలో ఘనంగా

# చీరల పంపిణీ

### మహిళా సంక్షేమానికి తొలి ప్రాధాన్యం



**నారాయణఖేడ్, అక్షిత ప్రతినిధి :** నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామంలో మహిళ సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకొని ప్రజా ప్రభుత్వం, ప్రజా పాలన అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన చీరల పంపిణీ కార్యక్రమం గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ పంచగామ బీరప్ప నేతృత్వంలో సక్రమంగా కొనసాగింది. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలోని పేద, మధ్యతరగతి మహిళలకు ఆర్థిక భారం తగ్గించడంతోపాటు, మహిళల గౌరవాన్ని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలవుతుందని తెలిపారు. ప్రతి అర్హురాలైన మహిళలకు చీర అందజేస్తామని, మహిళలు కుటుంబానికి మాత్రమే కాదు, సమాజ నిర్మాణానికి కూడా పునాదులు అని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా గ్రామస్థాయిలో పంచాయతీ పూర్తి బాధ్యతతో పనిచేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పేదల, మహిళల సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు కాగితాలకే పరిమితం కాకుండా గ్రామాల్లో ప్రత్యక్షంగా ప్రజలకు అందుతున్నాయి అంటే ఇది ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన కృషికి నిదర్శనమని అన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా సంక్షేమ పథకాలు మహిళల జీవితాల్లో మార్పులు తీసుకొస్తున్నాయని తెలిపారు. మహిళలకు ఆర్థిక భద్రత కల్పించే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు సామాజిక సమానత్వానికి దోహదపడుతున్నాయని అన్నారు. గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, అందుకే మహిళల సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకొని ప్రభుత్వ పథకాలు రూపుదిద్దుకుంటున్నాయని తెలిపారు. గ్రామస్థాయిలో రాజకీయ భేదాభిప్రాయాలు పక్కనపెట్టి సంక్షేమ కార్యక్రమాలు సమిష్టిగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు సక్రమంగా అమలయ్యేలా అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా సంఘాల అధ్యక్షురాలు సాయమ్మ,వీఓఏ బైండ్ల అనసుజ,గ్రామ వార్డ్ మెంబర్ బాలకృష□,గ్రామ దేవస్థానం చైర్మన్ మల్లయ్య,గ్రామ పెద్దలు నర్సింహులు, యువత యువకులు వివిధ మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల బ్రతుకులు మారాలంటే

# ఎర్రజెండా రాజ్యం రావాలి

### సమ సమాజ సాధనే సిపిఐ లక్ష్యం

### పోకల వెంకటేశ్వర్లు
### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు




**గరిడేపల్లి, అక్షిత ప్రతినిధి :** పేద ప్రజల జీవితాలలో వెలుగులు రావాలంటే భారతదేశంలో కూడా ఎర్రజెండా రాజ్యం రావడం ద్వారానే సాధ్యమవుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఐ ఆవిరావే దినోత్సవం సందరరేగా ఈరోజు గరిడేపల్లి మండలంలోని గానుగుబండ కొండాయిగూడెం గ్రామాలలో అరుణ పతాకాలను ఎగరవేశారు.

ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఆవిరవేంచి వంద సంవత్సరాలు పూర్తయినాయని ఈ సందరరేగా దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అంబరాలను అంటే సంబరాలు జరుపుకుంటున్నారని ఆయన అన్నారు. దోపిడీ రహిత సమాజ సాదనే సిపిఐ లక్ష్యమని ఆయన అన్నారు. భారత దేశంలో కూడా ఏదో ఒక రోజు కమ్యూనిస్టు రాజ్యం రాక తప్పదని ఆయన అన్నారు. జనవరి నెల 18వ తారీఖున ఖమ్మం పట్టణంలో సిపిఐ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారని ఆ కార్యక్రమానికి మన మండలంలో నుండి కూడా సిపిఐ కార్యకర్తలు వందలాదిగా పాల్గొని,ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, గ్రామ సర్పంచ్ కడియాల పద్మ ఉపసర్పంచ్ నాగుల మీర,సిపిఐ నాయకులు పంగ గోవిందు, బక్కయ్య, ఈదయ్య, చైర్మన్ సైదులు,ఈద ఆంజనేయులు,చింతలచెరువు పుల్లయ్య,పంగ సైదులు, షేక్ నబిసాహెబ్, పీరిసాహెబ్,మెండే వెంకన్న, మెండే సైదులు, చిన్న శంబయ్య, నందిపాటి కాషయ్య, ముండ్ల కోటయ్య,ముళ్ళ గోపాలకృష□, కోట సైదులు,తదితరులు పాల్గొన్నారు.

## నేటి కలెక్టరేట్ జర్నలిస్టుల ధర్నా జయప్రదం చేయండి

### అక్రిడిటేషన్ జీవో 252ను సవరించాలి

### ఇబ్రహీంపట్నం అసెంబ్లీ అధ్యక్షులు సూరమోని సత్యనారాయణ



**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:** జర్నలిస్టుల అక్రిడిటేషన్ జీవో 252ను సవరించాలని కోరుతూ టి యు డబ్ల్యూ జే - హెచ్,143 పిలుపుమేరకు ఈనెల 27న చేపట్టనున్న రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా జయప్రదం చేయాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ టి యు డబ్ల్యూ జే - హెచ్,143 అధ్యక్షులు సూరమోని సత్యనారాయణ కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శనివారం ఉదయం 9:30 గంటల వరకు జర్నలిస్టులందరూ రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కు చేరుకోవాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వం నూతనంగా జారీ చే సిన జర్నలిస్టు అక్రిడిటేషన్ జీవో 252ను నిరసిస్తూ ధర్నా చేపడం జరుగుతుందన్నారు.

అర్హులైనజర్నలిస్టులందరికీ అక్రిడి టేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జర్నలిస్టుల జంగ్ సైరన్ పేరిట చలో కలెక్టరేట్ నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని జర్నలిస్టులను కోరారు.రాష్ట్ర రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని, తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కావాలి

### బిజెపి నేత సాధినేని శ్రీనివాస్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** రాబోయే మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా బిజెపి సన్నాహక సమావేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు వార్డులలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకవెల్లి ప్రజలను చైతన్యం చేసి దేశ భద్రత అసాంఘిక శక్తులను నిలువరించే శక్తి బీజేపీ పార్టీకే ఉంటుంది అలాగే వచ్చే ప్రభుత్వం బీజేపీదే కాబట్టి ఓటర్లను కలిసి ఇంటి ఇంటి ప్రచారం చేయాలనీ కోరారు. అదేవిధంగా ముత్తిరెడ్డి కుంటకు చెందిన చిలుకూరి వెంకటేశ్వరు బిఆర్ఎస్ పార్టీ నుండి, సాధినేని శ్రీనివాస్ రావు, చిలుకూరి శ్యామ్, పురుషోత్తం, బంటు గిరి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బంటు సైదులు, ఎడ్ల రమేష్, సజ్జల నాగిరెడ్డి, రాజిరెడ్డి, వేణు, దాసరాజు శివ, అశోక్, అభి, నవీన్, బాషా, రవికుమార్ లు పాల్గొన్నారు

www.aakshitha.com People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# నూతన సర్పంచును ఘనంగా సన్మానించిన బ్రిలియంట్ పాఠశాల యాజమాన్యం



ఇల్లందు /అక్షిత న్యూస్: ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామానికి ఎన్నికైనటువంటి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని కుమారి గుగులోతు భూమిక నీ డోర్నకల్ పట్టణానికి చెందిన బ్రిలియంట్ పాఠశాల యాజమాన్యం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు ఈ సందరరేగా ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచాలని ముఖ్యంగా త్రాగునీరు రోడ్లు మురికి కాలువలు నిర్వహణ విషయంలో తక్షణమే పరిశీలించి పరిష్కారం చూసే విధంగా ఉండాలని అదేవిధంగా గ్రామంలో చిన్నారులకు ఆడుకోవడానికి ఒక క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు ఈ యొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ మల్లెల వసంతరావు, గ్రామ శాఖ అధ్యక్షులు వల్లభనేని అశోక్, దండవుల నాగయ్య, నూకల శ్రావణ్ కుమార్, గింజల వెంకటరెడ్డి, ఆలేటి కిరణ్ ,గుగులోతు వీరన్న తదితరులు పాల్గొన్నారు

# సమగ్ర శిక్ష..ఉద్యోగులకు శిక్ష

## సీఎం ఇచ్చిన హామీ నెరవేర్చాలి

కొడిమ్యాల, అక్షిత న్యూస్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రం ఆవిరావేం మొదలు ప్రభుత్వాలు, సంవత్సరాలు మారుతున్నా సమగ్ర శిక్ష ఉద్యోగుల జీవితాలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారయ్యాయి. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జిల్లా, మండలస్థాయి విద్యాశాఖ కార్యాలయాల్లో, పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న సుమారు 22 వేల మంది సమగ్ర శిక్ష (ఎస్ఎస్ఎ) తాత్కాలిక ఉద్యోగులకు 13 ఏండ్ల ఉద్యోగ కాలం గడిచినా..చేస్తున్న ఉద్యోగంలో ఎదుగూ బొదుగూ లేదు. వీరి సమస్యల పరిష్కారం కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లా కేంద్రాల్లో 24 రోజులు నిరవధిక సమ్మె చేయడం జరిగింది. బిఆర్ఎస్ ప్రభుత్వం వీరి సమస్యలను పరిష్కరించకపోగా అప్పటి కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి వీరి సమ్మె శిబిరాన్ని సందర్శించి టీ త్రాగినంత సమయంలో మీ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఏనాడు వీరి సమస్యను పట్టించుకున్న నాథుడు లేడు. సీఎం రేవంత్ రెడ్డి వీరికి ఇచ్చిన హామీని పరిష్కరించక పోవడంతో రాష్ట్రవ్యాప్తంగా మళ్లీ 28 రోజుల నిరవధిక సమ్మెను వీరు చేయడం జరిగింది. అయినప్పటికీ నేటికీ వీరి సమస్య పరిష్కారం కాలేదు. కనుక సీఎం పెద్ద మనసుతో ఈ చిరుద్యోగులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చి ఈ ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని వేడుకుంటున్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



కొడిమ్యాల, అక్షిత న్యూస్: మండలంలోని పలు గ్రామాల చర్చిలలో క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఇటీవల నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ప్రజాప్రతినిధులు సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, ఉపసర్పంచ్ గుర్రం నర్సయ్య లు పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, క్రిస్టియన్ సోదర సోదరీమణులు, తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ మున్సిపల్ జోన్‌కు నూతన జోనల్ కమిషనర్ నియామకం

## బాధ్యతలు స్వీకరించిన సందీప్ కుమార్ ఝా ( ఐఏఎస్ )



అక్షిత న్యూస్ / గాజులరామరం : గ్రేటర్ హైదరాబాద్ నగర పాలనలో మరో కీలక అడుగు పడింది. నగర పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో కుత్బుల్లాపూర్ ప్రాంతాన్ని ప్రత్యేక జోనల్ పరిధిగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో కుత్బుల్లాపూర్ జోన్‌కు నూతన జోనల్ కమిషనర్‌గా ఐఏఎస్ అధికారి సందీప్ కుమార్ ఝా బాధ్యతలు స్వీకరించారు.

**కుత్బుల్లాపూర్‌లో అధికారికంగా జోన్ కార్యాలయం ప్రారంభం**

ఇటీవలి వరకూ బస్తీలు, మురికివాడలుగా ఉన్న ఈ ప్రాంతం ఇప్పుడు పూర్తిస్థాయి జోనల్ పరిపాలనకు కేంద్రంగా మారింది. గ్రేటర్ హైదరాబాద్ నగర విస్తరణలో భాగంగా శివారు మున్సిపాలిటీలను గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)లో విలీనం చేసిన సంగతి తెలిసిందే. ఉత్తర్వులు వెలువడిన వెంటనే కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలోనే జోనల్ కమిషనర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. తెల్లవారుజామునే అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయగా, సందీప్ కుమార్ ఝా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. జోనల్ పరిధిలో పరిపాలనా విభజనకు సంబంధించి జీఓ జారీ కావడం నగర పాలనలో ఒక మైలురాయిగా అధికారులు అభిప్రాయపడ్డారు.

**బాధ్యతల స్వీకరణకు లాంఛన స్వాగతం**

కుత్బుల్లాపూర్ జోనల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వివిధ మునిసిపాలిటీల డిప్యూటీ కమిషనర్లు పాల్గొని నూతన జోనల్ కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో

గాజులరామరం మునిసిపల్ డిప్యూటీ కమిషనర్ మల్లా రెడ్డి, కుత్బుల్లాపూర్ మునిసిపల్ డిప్యూటీ కమిషనర్ నర్సింహా , నిజాంపేట్ మునిసిపల్ డిప్యూటీ కమిషనర్ సాబీర్ అలీ , దుందిగల్ మునిసిపల్ డిప్యూటీ కమిషనర్ వెంకటేష్ నాయక్ , కొంపల్లి మునిసిపల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

**కుత్బుల్లాపూర్ జోన్‌లో 7 సర్కిళ్లు- స్పష్టమైన విభజన**

కుత్బుల్లాపూర్ జోనల్ పరిధిని మొత్తం ఏడు సర్కిళ్లుగా విభజిస్తూ ప్రభుత్వం జీఓ జారీ చేసింది.

1) చింతల్ సర్కిల్ –5 వార్డులు
279 రోడమేస్త్రి నగర్, 280 జగద్గిరిగుట్ట, 281 రంగారెడ్డి నగర్, 282 చింతల్, 283 గిరి నగర్

2) జీడిమెట్ల సర్కిల్–4 వార్డులు
284 గణేష్ నగర్, 285 పద్మ నగర్, 286 కుత్బుల్లాపూర్, 287 పేట్ బషీరాబాద్

3) కొంపల్లి సర్కిల్–4 వార్డులు
288 కొంపల్లి, 289 దూలపల్లి, 290 సుభాష్ నగర్, 292 సాయిబాబా నగర్

4) గాజులరామరం సర్కిల్–4 వార్డులు
277 మహాదేవ్‌పురం, 278 గాజులరామరం, 291 షాపూర్ నగర్, సూరారం

5) నిజాంపేట్ సర్కిల్–4 వార్డులు
273 నిజాంపేట్, 274 బాచుపల్లి, 275 బండారి లేఔట్, 276 ప్రగతి నగర్

6) దుందిగల్ సర్కిల్–3 వార్డులు
294 బహదూర్‌పల్లి, 295 బౌరంపేట్, 296 దుందిగల్

7) మేడ్చల్ సర్కిల్–3 వార్డులు
297 మేడ్చల్, 298 పూడూర్ కిష్టాపూర్, 299 గుండ్లపోచంపల్లి

**ప్రజల అవసరాలకు వేగవంతమైన పరిష్కారం**

ఈ కొత్త జోనల్ విభజనతో వార్డు స్థాయిలోనే సమస్యల పరిష్కారానికి అవకాశం ఏర్పడనుంది. రహదారులు, డ్రెయినేజీ, పారిశుధ్యం, తాగునీరు, స్ట్రీట్‌లైటింగ్ వంటి మౌలిక వసతుల పనులకు స్పష్టమైన బాధ్యతలు కేటాయించడంతో అభివృద్ధి పనులు వేగంగా సాగుతాయని అధికారులు స్పష్టం చేశారు. మొత్తంగా, కుత్బుల్లాపూర్ జోన్ ఏర్పాటు నగర పాలనను ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా కీలక మార్పుగా నిలవనుంది.

# ఈటూరు సర్పంచ్‌కు బీసీ జేఏసీ నేతల శుభాకాంక్షలు

**వంగూరి దామోదర్ సత్కారం గ్రామాభివృద్ధిపై నేతల ఆకాంక్ష**

**నమ్మకం ధైర్యం నింపే నాయకత్వం కావాలి నేతల సూచన**

**అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలి**

**సామాజిక సమానత్వంతోనే నిజమైన గ్రామాభివృద్ధి సాధ్యం**

**ప్రజల మధ్య సర్పంచ్ పాలన ఉండాలి ప్రజలకు నమ్మకంగా పనిచేయాలి**

**జిల్లా బిసి జేఏసీ నేతలు భద్రబోయిన సైదులు బై రోజు మదనాచారి**



నాగారం అక్షిత న్యూస్ : నూతన సర్పంచ్ కు బిసి జేఏసీ జిల్లా నేతల శుభాకాంక్షలు. మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో నూతన సర్పంచ్ గా ఎన్నికైన వంగూరి దామోదర్ ను సూర్యాపేట జిల్లా బిసి జేఏసీ సూర్యాపేట జిల్లా కన్వీనర్ భద్రబోయిన సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు బైరోజు మదనాచారి లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. నూతన ప్రజా ప్రతినిధిగా బాధ్యతలు చేపట్టిన సందరరేగా ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ సందరరేగా బీసీ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు బైరోజు మదనాచారి మాట్లాడుతూ ఈటూరు గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నూతన సర్పంచ్ నడిపించాలని ఆకాంక్షించారు. సర్పంచ్ గా ఎల్లవేళలా గ్రామ ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించే ప్రయత్నం చేయాలని సూచించారు. వంగూరి దామోదర్ అన్న అంటే గ్రామ ప్రజల్లో ధైర్యం, నమ్మకం కలిగేలా నాయకత్వం ప్రదర్శించాలని మనసూార్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. అలాగే గ్రామాభివృద్ధి అనేది కేవలం మౌలిక సదుపాయాల కే పరిమితం కాకుండా, సామాజిక సమానత్వం, ప్రజల ఐక్యతతోనే సాధ్యమవుతుందని అన్నారు. గ్రామంలోని అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు తీసుకెళ్లే పాలనలతోనే నిజమైన అభివృద్ధి సాధ్యమని తెలిపారు. గ్రామపంచాయతీ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా కృషి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. నూతన సర్పంచ్ వంగూరి దామోదర్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానని అహామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ జిల్లా నాయకులు కక్కిరేణి నాగేంద్రబాబు, కాగితాల కిరణ్ కుమార్ చారి, ముత్యం నాగేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రజెండా లేని పోరాటాలు లేవు

**అంతరాలు లేని సమసమాజ స్థాపనే లక్ష్యం**

**మంద పవన్, సీపీఐ జిల్లా కార్యదర్శి,సిద్దిపేట**

**ఘనంగా గజ్వేల్‌లో సీపీఐ శత జయంతి ఉత్సవాలు..**



**గజ్వేల్, అక్షిత ప్రతినిధి :** ఈ దేశంలో ఎర్రజెండా లేని, కమ్యూనిస్టులు లేని పోరాటాలు లేవని,పేదల పక్షాన నిరంతరం సీపీఐ పార్టీగా పోరాడుతామని, అంతరాలు లేని సమ సమాజ స్థాపనే లక్ష్యంగా పని చేస్తామని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. శుక్రవారం రోజున గజ్వేల్ కేంద్రంలో సీపీఐ 101వ ఆవిరావే దినోత్సవం పురస్కరించుకుని పార్టీ కార్యకర్తలు భారీ నిర్వహించారు. అనంతరం ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద సీపీఐ అరుణ పతాకాన్ని మంద పవన్ ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందరరేగా మంద పవన్ మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న సిపిఐ పార్టీ కాన్పూర్లో ఆవిరావేం నుండి నేటి వరకు అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించిన ఘనత ఉందని చట్టసభల్లో కార్మికుల, కర్షకుల విద్యార్థులకు అనేక చట్టాలు చేసినటువంటి ఘనత సిపిఐ పార్టీకి ఉన్నది అన్నారు.. అదేవిధంగా దేశ స్వతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాట నిర్వహించి అనేకమంది కమ్యూనిస్టులు వీరమరణం పొంది దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషించిందని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటలు నిర్వహించి మూడు వేల గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచడం జరిగిందని గుర్తు చేశారు.. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సిపిఐ పార్టీ కీలకపాత్ర పోషించి తెలంగాణ సాధించడంలో ముందు వరుసలో ఉందన్నారు.. బడుగు బలహీన వర్గాల కోసం,విద్యార్థులకోసం,యువత కోసం, మహిళలకోసం, నిరంతరం వారి హక్కుల కోసం,ప్రజల పక్షాన కార్మికుల కర్షకుల పక్షాన పోరాటలు చేస్తున్నటువంటి పార్టీ సిపిఐ అన్నారు..తాడిత,పీడిత వర్గాల అభ్యున్నతికి సీపీఐ పాటు పడుతుందని,కొంత మంది కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకులు కమ్యూనిస్ట్ పార్టీలు అంతం అయిపోతుందని మాట్లాడుతున్నారని,కానీ ప్రకృతి ఉన్నన్ని రోజులు ఎర్రజెండా ఒరగదని ఆయన అన్నారు..

సిపిఐ పార్టీకి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందరరేగా వచ్చే నెల జనవరి 18 నాడు ఖమ్మంలో నిర్వహించే శతయంతి ముగింపు ఉత్సవాల భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కమ్యూనిస్టు నాయకులు కార్యకర్తలు కార్మికులు కర్షకులు మేధావులు అన్ని వర్గాల ప్రజలు సానుభూతి పరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బట్టు దయనందరెడ్డి,జేరిపోతుల జనార్ధన్,గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి శివలింగు కృష్ణ,జిల్లా కౌన్సిల్ సభ్యులు స్వర్గం రాజేశం, మండల సహాయ కార్యదర్శి కొండంగి పోచయ్య బొడ్ల సాయిలు మొట్ట శ్రీనుచింత శ్రీను ముత్రాజ్ పలి హమాలి కార్మిక సంఘం నాయకులు ప్రజ్ఞాపూర్ హమాలి కార్మిక సంఘంనాయకులుకంకుల కార్మిక సంఘం నాయకులు భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మిట్టపల్లి సుధాకర్, రామగళ్ల నరేశ్,నాయకులు నర్సింహ రెడ్డి,కానుగుల రామనకర్ మరియు మహిళలుతదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా మట్ట జన్మదిన వేడుకలు

**వరంగల్, అక్షిత బ్యూరో:** టియుడబ్ల్యుజే (ఐజేయూ) వరంగల్ జిల్లా కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్ జన్మదినాని పురస్కరించుకొని హంటర్ రోడ్ లోని ఓ కన్వెన్షన్ హాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు.

ఈ సందరరేగా వివిధ యూనియన్ల నాయకులతో పాటు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ పాలడుగుల సురేందర్, ఉపాధ్యక్షుడు వెల్ది రాజేందర్, సంయుక్త కార్యదర్శి భావండ్ల పెల్లి కిరణ్ కుమార్, లు పాల్గొని






దుర్గాప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందరరేగా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్ మాట్లాడుతూ వారి సేవలు వరంగల్ జిల్లా ప్రజలకు జర్నలిజం రంగంలో ఇంకా ఎంతగానో ఉపయోగపడాలని రాజ్ న్యూస్ ద్వారా వారు చేస్తున్న సేవలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ప్రజా సమస్యల పరిష్కారం కోసం జర్నలిజం లో రాణిస్తూ ఎన్నో సేవలు చేస్తున్నారని యూనియన్లకు అతీతంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న దుర్గాప్రసాద్ ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు శ్రీరాం రామచందర్ పిన్న శివకుమార్, గడ్డం కేశవమూర్తి, బుదారపు శ్రీనివాస్, జన్మ స్వామి, శ్రీధర్ చిన్నబాబు, నయీం, సుధాకర్, మెరుగు ప్రతాప్, జన్ను కోర్నెలు, తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# నిర్వహణ లోపం.. ప్రయాణికులకు శాపం

**నిరుపయోగంగా బస్టాండ్**

**క్రమేణా శిథిలావస్థలోకి...**



**కొడిమ్యాల, అక్షిత న్యూస్ :** జగిత్యాల జిల్లాలోని కొడిమ్యాల, పేరుకు మండల కేంద్రం. అక్కడ ప్రయాణ ప్రాంగణం ఉన్నా లేని క్రిందికే లెక్కా, నిర్వహణ లోపంతో క్రమేణా శిథిలావస్థలోకి చేరి ప్రయాణికులకు శాపంగా మారింది. అధికారులు గానీ, ప్రజాప్రతినిధులు గానీ ప్రాంగణం ముందు నుండి పలుమార్లు చూసీ చూడనట్లుగా వెళ్ళడమే గానీ ఆ ప్రాంగణమును, ప్రయాణికుల సమస్యలను గానీ ఏనాడు పట్టించుకున్న నాథుడు లేడు. బస్సులు వచ్చే వరకు ప్రాంగణం ముందు ఉన్న ఒకే ఒక చెట్టే వారికి శ్రీరామ రక్ష, అక్కడ ఉన్న రెండు బెంచీలపై కొందరు ప్రయాణికులు కూర్చోగా మిగిలిన వారు చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకూ బస్సు వచ్చే వరకు కాళ్ళు కట్టెలు అయినా సరే నిలబడి వడిగాపులు కాయడం తప్పదు. మండల కేంద్రం నుండి నిత్యం సుమారు వెయ్యి మంది ప్రయాణికులు జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ మూడు జిల్లా కేంద్రాల వైపు ప్రయాణాలు చేస్తుంటారు. ఈ సమస్యలపై మీడియా ముఖంగా పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువస్తున్నా నేటికీ మారని ఈ ప్రయాణ ప్రాంగణం దుస్థితి. ఇటీవల నూతనంగా అధికారం చేపట్టిన గ్రామ ప్రజాప్రతినిధులైనా ఈ ప్రయాణ ప్రాంగణంను వాడుకలోకి తీసుకు వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నూతన సర్పంచులకు రాజకీయ శిక్షణ తరగతులు

**బాలవికాస స్వఛరేద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహణ**

**సద్వినియోగం చేసుకోవాలన్న జిల్లా గ్రంథాలయ చైర్మన్**

**కేడం లింగమూర్తి**



**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి:** ఈనెల 27,28 తేదీల్లో హనుమకొండ జిల్లా కాజీపేటలో బాలవికాస స్వఛరేద సేవా సంస్థ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న రాజకీయ శిక్షణ తరగతులను నూతన సర్పంచులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి తెలిపారు. ఈ మేరకు హుస్నాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల అభివృద్ధి గురించి తీసుకోవాల్సిన చర్యల విషయమై రెండు రోజుల తరగతులలో సుశిక్షితులైన బోధకులు నూతన సర్పంచులకు బోధిస్తారన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులతో ఏ విధంగా మాట్లాడాలో సభలు సమావేశాల్లో ప్రజలతో ఏ విధంగా మాట్లాడాలో నూతన సర్పంచులకు ఈ తరగతలలో నేర్పిస్తారన్నారు. తను కూడా హుస్నాబాద్ సర్పంచ్ అయిన సమయంలో ఈ సంస్థలో శిక్షణ తీసుకోవడం జరిగిందన్నారు. నామ మాత్రపు ఫీజు చెలిస్తే రెండు రోజులపాటు భోజన వసతి సౌకర్యం కల్పిస్తారన్నారు.

## ముదిరాజ్ సర్పంచుల సన్మాన సభను విజయవంతం చేయాలి..

**భువనగిరిలో వాల్ పోస్టర్ ఆవిష్కరణలి**



**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్ :** ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన ముదిరాజ్ సర్పంచులకు హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగే ముదిరాజ్ సర్పంచ్ల సన్మాన సభను జయప్రదం చేయాలని ముదిరాజ్ సమన్వయ కమిటీ నాయకులు పిట్టల అశోక్, పిట్టల బాలరాజు, గుర్రాల శివ నాగేందర్ లు పిలుపునిచ్చారు. శుక్రవారం భువనగిరి క్లబ్ ఆవరణలో సన్మాన సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా గెలుపొందిన ముదిరాజ్ సర్పంచులకు తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 30న హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు, యువజన మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్, ముదిరాజ్ కోపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజులు హాజరవుతారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గెలుపొందిన ముదిరాజ్ సర్పంచులు సన్మాన సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కుక్కదువు సోమయ్య, సాదు విజయకుమార్, ఉడుత భాస్కర్, ఎనబోయిన జాంగిర్, బోయిని బాలయ్య, చాగంటి నరసింహ, బిస్కుంట సత్యనారాయణ, దిడ్డికాడి భగత్, గుర్రాల మల్లేష్, డొప్ప వెంకటేష్, జిన్న మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనాసాగరం గ్రామం అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలి

**పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి**




**ఖమ్మం /అక్షిత బ్యూరో :** అనాసాగరం గ్రామం అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ తంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. నేలకొండపల్లి మండలం అనాసాగరం గ్రామంలో నూతనంగా సర్పంచ్ గా ఉప సర్పంచ్ గా ఎన్నికైన బొడ్డు రాంబాబు షేక్ మదర్ సాహెబ్ లు నిన్న ఖమ్మం లో పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తంబూరు దయాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసమస్యలు పరిష్కరిస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేసి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెలికాం అడ్వైజర్ మెంబెర్ షేక్ ఇమామ్ బాయ్ అనాసాగరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి వెంకట నారాయణ బొడ్డు మధు తదితరులు పాల్గొన్నారు.

### సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న కమ్యూనిస్టు పార్టీ శత జయంతి

# ఉత్సవాలను జయప్రదం చేయండి

**పేర్ల నాగయ్య సీపీఐ(ఎం-ఎల్ )మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శిలి**




**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిరభవించి 100 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందరరేగా రేపు (శనివారం) హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఐ(ఎం.ఎల్ ) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో లివందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమం - గుణపాఠాలు - కర్తవ్యాలు అనే అంశంపై సెమినార్ నిర్వహిస్తున్నామని, పార్టీ శ్రేణులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ పేర్ల నాగయ్య పిలుపునిచ్చారు.

ఈరోజు తిరుమలగిరి పట్టణంలోని కామ్రేడ్ పొట్ల రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా కామ్రేడ్ పేర్ల నాగయ్య మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26 నుండి 28 వరకు కాన్పూర్ లో 500 మంది ప్రతినిధులతో కమ్యూనిస్టు శ్రేణులు సభ నిర్వహించి భారత కమ్యూనిస్టు పార్టీని స్థాపించినారని ఆయన తెలియజేసినారు. నాటి నుండి భారత స్వాతంత్ర్య ఉద్యమం కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించి, భారతదేశ విముక్తి కొరకు కీలక పాత్ర వహించిందని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, శ్రీకాకుళం గోదావరి, నక్సల్ బరి తదితర చారిత్రిక పోరాటాలన్నీ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జరిగినయని గుర్తు చేశారు. ఈ క్రమంలోనే పార్టీ ఆతివాద మితవాద అవకాశవాదాలకు గురి అవుతూ, అనేక రకాల చీలికలు ఎదుర్కొన్నదని ఆవేదన చెందారు. భారతదేశంలో విప్లవం విజయవంతం అవడం కోసం సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ గా ఏర్పడి సరియైన పందా కోసం కృషి చేస్తుందని తెలియజేసినారు. అంతిమంగా ఈ దేశంలో సోషలిస్టు సమాజాన్ని ఏర్పరచుట కోసం అలుపెరగని పోరాటం చేస్తున్నది మాసులైన్ పార్టీ అని అన్నారు. అందులో భాగంగానే రేపు హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమం గుణపాఠాలు కర్తవ్యాలు అంశంపై సెమినార్ నిర్వహిస్తున్నామని, ఇందులో కామ్రేడ్ భార్గవ్ , కామ్రేడ్ పోటు రంగారావు , కామ్రేడ్ కేజీ రామచందర్ ప్రసంగిస్తారని తెలియజేసినారు. పార్టీ శ్రేణులు విప్లవ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేసినారు.

ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు కందుకూరి కొండయ్య, నాయకులు ఈదుల యాదగిరి, జానీ బేగం, చాగంటి నరసక్క, దాసరి లక్ష్మి, మేకల శ్రీను,రాపాని యాదమ్మ, రాపాని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి

**ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వేముల**



**కోదాడ అక్షిత ప్రతినిధి:** గ్రామాల అభివృద్ధికి ఎన్ఎస్ఎస్ యూనిట్ నిరంతరం కృషి చేస్తుందని యూనిట్ అధికారి వేముల వెంకటేశ్వర్లు అన్నారు

కె. ఆర్. ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో మునగాల మండలం నరసింహాపురం గ్రామంలో శీతాకాలపు ప్రత్యేక శిబిరం శుక్రవారం కూడా కొనసాగింది. ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ, మునగాల మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని రోడ్డుకు ఇరువైపుల ఉన్న మురికి కాలువలలో పేరుకు పోయిన మట్టిని, చెత్తను తొలగించడం జరిగిందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వేముల అన్నారు అదేవిధంగా రోడ్డుకు అడ్డంగా ఉన్న కంపచెట్లను తొలగించడం . గ్రామం నడిబొడ్డులో ఉన్న కళ్యాణ మంటపం చుట్టూ శుభ్రపరచి నీటితో కడగడం లాంటి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా వాలంటీర్స్ ను ఉద్దేశించి వేమూరి సత్యనారాయణ, పిడతల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, విద్యార్థులకు సామాజిక సమస్యలపై అవగాహన పెరుగుతుందని, గ్రామాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా సమాజ నిర్మాణంలో క్రియాశీలక పాత్రను పోషించవచ్చని వారన్నారు. ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ వెళ్లిన తర్వాత కూడా గ్రామస్తులు ఈ శుభ్రతను పాటించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రెడ్డెబోయిన ప్రశాంత్, వార్డు సభ్యులు పఛిపాల నరేష్ గ్రామ పెద్దలు గుండు లక్ష్మీనారాయణ. భారీ లక్ష్మయ్య వీరబోయిన వినోద్ . బొమ్మవెంకన్న..రామలింగయ్య అల్లి చిన్న వెంకయ్య. విద్యార్థులు, గ్రామ యువకులు, గ్రామపంచాయతీ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

## డివిజన్‌ను అన్ని విధాల అభివృద్ధి చేస్తా

**కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి**



**వరంగల్, అక్షిత బ్యూరో:** కొత్తవాడ గోపాలస్వామి గుడి దగ్గర ఉన్న తోట మైదానంలో పశువుల సంచారం అధికంగా ఉండడం వల్ల గ్రౌండ్ చుట్టూ పశువులు దూరకుండా క్యాటిల్ డ్రాప్ నిర్మాణం పనులను పర్యవేక్షిస్తున్న 22వ డివిజన్ కార్పొరేటర్ బసవరాజు కుమారస్వామి ఈ సందరరేగా డివిజన్లోని ప్రధాన నిర్మాణాల పక్కన ఉన్నటువంటి డ్రైనేజ్ పనులను కూడా పరిశీలిస్తూ గ్రౌండ్ చుట్టూ ఉన్న వీధులలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని అధికారులను కోరారు.

ఈ సందరరేగా కార్పొరేటర్ బసవరాజు కుమారస్వామి మాట్లాడుతూ డివిజన్లో మిగిలిపోయిన సమస్యలు గత 30 ఏళ్ల కాంచి పెండింగ్ పడుతున్న ఆక్రమణలు రోడ్డుకు అడ్డంగా నిర్మించిన నిర్మాణాలను డ్రైనేజీలు ఆక్రమించి నిర్మించిన ఆక్రమణలను సైతం అందరి సహకారంతో తొలగించి డివిజన్ అభివృద్ధికి అందరు ముందుకు వచ్చేలా కాలనీవాసులను సమన్వయపరిచి అధికారుల ప్రోత్సాహంతో వాడవాడల రోడ్లు డ్రైనేజీ మంచినీటి పైప్ లైన్లు మరమ్మత్తులు చేపిస్తున్న ఇంకా ఎంతో చేయాల్సి ఉందని తప్పకుండా స్థానిక శాసన సభ్యురాలు మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండ మురళి సహకారంతో అభివృద్ధి పనులను హామీ ఇచ్చిన ఏ ఒక్కటి వదలకుండా పూర్తి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు అధికారులు పాల్గొన్నారు.